# మజర్-ఏ-శరీఫ్ లో జరిగిన తీవ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన భారత్

ఏప్రిల్ 22, 2017

మజర్-ఏ-శరీఫ్ లో ఏప్రిల్ 21 న ఆఫ్ఘన్ నేషనల్ డిఫెన్స్ ఫోర్సెస్ యొక్క ధైర్యమైన సిబ్బంది తో సహా అనేకమంది ప్రాణాలను బలిగొన్న గర్హనీయమైన తీవ్రవాద దాడిని భారత్ తీవ్రమైన పదజాలంతో ఖండిస్తున్నది. భారత ప్రజలు మరియు ప్రభుత్వం తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నారు మరియు ఈ కఠిన సమయములో అఫ్ఘానిస్తాన్ ప్రజలు మరియు ప్రభుత్వానికి తోడుగా నిలబడివున్నారు.

అఫ్ఘానిస్తాన్ సరిహద్దు అవతలనుండి అఫ్ఘానిస్తాన్ లో తీవ్రవాదానికి మద్దతు ఇస్తూ నడుపుతున్న తీవ్రవాద సురక్షిత స్థావరాలను వెంటనే తొలగించాల్సిన అవసరాన్ని ఈ తీవ్రవాద దాడి గుర్తుచేస్తుంది. తీవ్రవాదం యొక్క అన్నీ రూపాలను పోరాడడంలో మరియు హింసాత్మక తీవ్రవాదానికి పాల్పడుతున్నవారిని ఎక్కడ వున్నా చట్టం ముందుకు తేవడంలో అఫ్ఘానిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలకు భారత్ తన మద్దతు నిలకడగా అందిస్తుంది.

న్యూ ఢిల్లీ
ఏప్రిల్ 22, 2017